


# అసలుమందు

వింధ్యవాసిని

భువనేశ్వరి పత్రిక ఆఫీసు చేరుకుని టయిం చూసుకుంది. 'ఛీ! ఎంత త్వరగా వద్దామనుకున్నా పావు గంట ఆలస్యమయి పోయింది' అని మనసు-లోనే చిరాకు పడిపోయింది. ఆమె ప్రతీ రోజూ దాదాపు అదే సమయానికి ఆఫీసుకు చేరుతుంది; కానీ ప్రతీ రోజూ ఆలస్యం అయిపోయూనని చిరాకు పడటం మాత్రం మానుకోదు.

మోపెడ్ దిగి, హేండిల్‌కి ఉన్న చిన్నసైజు గోనె సంచీలాంటి, హేండ్‌బాగ్‌తీసి భుజానేసుకుని అటూ ఇటూ చూసింది. పోర్టికోలో మెట్లమీద కూర్చుని ఉన్న చప్రాసీ లేచి వస్తూ కనిపించాడు. మోపెడ్ అతనికి అప్పగించింది. పరుగులాంటి నడకతో మెట్లెక్కి మూడో అంతస్తు చేరుకుంది. అర్జంటుగా వెళ్ళాల్సినప్పుడు మెట్లు ఎక్కడం, నిదానంగా వెళ్ళేటప్పుడు లిఫ్ట్ ఉపయోగించటం ఆమెకు అలవాటు.

పొట్టిగా, సన్నగా చెక్క బొమ్మలా కనిపించే భువనేశ్వరి గంజిపెట్టి ఇస్త్రీ చేసిన నేత చీరలు తప్ప మరో రకం కట్టగా ఎవరూ చూడలేదు. ఎప్పుడూ ముక్కు మీదికి జారుతూ ఉండే స్టీలురిమ్ కళ్ళద్దాలు, కనీసం రెండు రోజుల కొకసారి భుజానేసుకునే బెల్టు తెగుతూ ఉండే పాతఫాషన్ హేండ్‌బాగ్, పద్నాలుగేళ్ళ క్రితం తన పెళ్ళిలో వాళ్ళాయన బహుమతిగా ఇచ్చిన బంగారం గొలుసు చేతి గడియారం, పచ్చగా మెరిసే చిన్న పాదాలను అంటి పెట్టుకుని ఉండే సాండల్స్, ఆమె ఉపయోగించే కొన్ని ప్రత్యేక మయిన వస్తువులు. ఆమెకు అర్జంటుగా, స్పీడుగా తప్ప ఏ పనీ చేయటం అలవాటు లేదు. అందుకనే, మామూలు కన్నా రెండింతలు వేగంతో కాలం పరుగుతీసే దినపత్రిక ఆఫీసులో, సులభంగా తట్టుకొనగలుగుతోందంటే అతిశయోక్తి కాదు. ఆఫీసులో ఆమెను, స్నేహితులు, సహోద్యోగులు, అభిమానులు అంతా 'రన్నింగ్ కంప్యూటర్' అని పిలుస్తుంటారు.

సబ్ ఎడిటర్లతో నిండుగా ఉన్న న్యూస్ డెస్కులన్నీ దాటుకుని 'న్యూస్ ఎడిటర్' అని వ్రాసి ఉన్న తన కాబిన్‌లో దూరి తన కుర్చీలో కూర్చుంది భువనేశ్వరి. ఆమె ఆ ఆఫీసులో చేరిన నాటినుంచీ గుంపులో, న్యూస్‌డెస్క్‌ల మధ్య కూర్చోవడమే అలవాటు. హఠాత్తుగా ప్రమోషన్ రావటంతో, నెల రోజుల నుంచీ మాత్రమే ఇలా వేరుగా కూచుంటోంది. అందుకే ఇంకా అలవాటు కాలేదు. పొద్దున్న వచ్చి కూచున్న వెంటనే కొంతసేపు ఊపిరి ఆడనట్లు, ఉక్క పోస్తున్నట్లు ఉంటుంది. అప్పటికీ తను ఆ గదిలో కూర్చోకుండా ఉండేందుకు చేయగల ప్రయత్నం చేసింది. ఎడిటర్‌గారు (పేపరు యజమాని ఆయనే) పిలిచి ప్రమోషన్ విషయం చెప్పిన రోజున, తను ఆ కాబిన్‌లో కూర్చోలేననీ, తనకా పదవి వద్దనీ ఎంతగానో పోట్లాడింది. కానీ ఆయన ససేమిరా అన్నారు. న్యూస్ ఎడిటర్ సీటులో ఉన్న వ్యక్తి రిటయిరవటంతో ఆ గది ఖాళీ అయింది. 'అందులో కూర్చో గల అర్హత నీ కొక్క దానికే ఉంది. మరో దారి లేదు' అని పట్టు బట్టి ఒప్పించారు.

టేబిల్ మీద మధ్యలో ఉన్న నీలం రంగు ప్లాస్టిక్ ట్రే నిండుగా కాయితాలున్నాయి. వాటిల్లో పావు భాగం, దేశం నలుమూలలా ఉండి సమాచారాలు సేకరించే తమ పత్రిక ప్రతినిధుల ఉత్తరాలు, టెలి-గ్రాములు అయితే, ముప్పావు భాగం వివిధ సమా-చార సంస్థలు గత పదహారు గంటలుగా పంపిన టెలిప్రింటరు మెసేజీలు. అన్నిటినీ భువనేశ్వరి రెండు గంటల సమయం లోపల చూసి, ఆ రోజు పేపరు మొదటి ఎడిషనుకు వెళ్ళవలసిన వాటిని ఎన్ను-కోవాలి.

'ఈ బొత్తిలో సగం కొంపలు మునిగినవీ, ముంచేవీ వార్తలుంటాయి. వాటిలో ఏవి ముఖ్యం అని ఎన్నుకోవటం' అని గొణుక్కుంటూ కుర్చీలో సర్దుకు కూర్చుని, నీలం రంగు ట్రేకి రెండు వయిపులా మరో రెండు పసుపు రంగు ఖాళీ ట్రేలు

అమర్చుకుంది

అరగంట సేపయినా పేపర్లు చూసిందో లేదో ఎడిటర్‌గారి నుండి పిలు పొచ్చింది విసుక్కుంటూ లేచి వెళ్ళి అయిదు నిముషాలు మాట్లాడి వచ్చే సింది మళ్ళీ పేపర్లు చూడబోతుండగా, ఎందుకో కడుపులో మంటగా, కాస్త నొప్పిగా అనిపించింది 'టిఫిన్ తిని గంటేగా అయింది ఆకలేస్తోందా? ఏమో ' అనుకుని బోయ్‌తో కాఫీ తెప్పించుకుని తాగింది నొప్పి పోయిందో లేదో గానీ తను మాత్రం దాన్ని పట్టించుకోకుండా సీరియస్‌గా పనిలో మునిగిపోయింది

మరో అరగంటకు ఫోన్ మోగింది ఫోన్ తీసుకో-కుండా టేబిల్ కొసన అతికించి ఉన్న బజర్ నొక్కింది అద్దాల పార్టిషన్ అవతల కూర్చుని ఉన్న ఆమె అసిస్టెంటు రాజు పరుగెత్తి వచ్చాడు

ఏమయ్యా ముందే చెప్పాను కదా? పన్నెండు గంటల దాకా, నాకు ఫోనొచ్చినా, నువే తీసుకోవాలనీ, నన్ను డిస్టర్బ్ చేయవద్దనీ ఎన్నిసార్లు చెప్పాను?"

ఫోనొచ్చింది మీ ఇంటి నుంచీ మేడమ్ చాలా అర్జంట్ అట అందుకనీ అని చెవి గోక్కుంటూ నిలుచున్నాడు అక్కడే

విసురుగా ఫోన్ తీసుకుని హలో అంది భువనేశ్వరి

మాట్లాడుతున్నది ఆమె మొదటి సంతానం, పన్నెండేళ్ళ రమ అమ్మా మరేమో ఇక్కడొక ప్రమాదం జరిగిపోయిందే ఇప్పుడే కొన్ని సెకండ్లు అయింది అంతే "

'సరే సరే అసలేమయిందీ? "

నువ్వటు వెళ్ళగానే తమ్ముళ్ళిద్దరూ తోటలో ఆడుకుంటామని వెళ్ళారు నేను పక్కింటి వాళ్ళ సుమ లేదూ దాంతో "జేమ్సు బాండ్ – 999" సినిమా కథ చెప్పించుకుందామని వెళ్ళాను "

"నువ్వు భాగోతం విప్ప కమ్మాయి అసలేం జరిగిందో "

'నే వచ్చేసరికి ఏ మయిందో గానీ తమ్ముళ్ళిద్దరూ యుద్ధం చేస్తున్నారు నువ్ నిన్న కొత్తగా నాటిం చావే మందారం అంట్లు, అవి చెరొకటి పీక్కుని కొట్టుకుంటున్నారు "

మందారం అంట్లు" అని వినగానే "అయ్యో" అని తల పట్టుకుంది భువనేశ్వరి రాజు గుడ్లప్పగించి చూస్తున్నాడామె వయిపు

"ఇద్దరూ కలిసి ఎర్ర రోజా ఉన్న పాట్ పగల గొట్టి, ముక్కలు ఒకరి మీదొకరు విసురుకున్నారు "

"నువ్వేం చేస్తున్నావే అంత సేపు?"

"నేను వచ్చేసరికే పాట్ పగిలుందమ్మా హరి పెద్ద ముక్క ఒకటి రమణ మీదికి విసరబోతే నే పట్టుకుని 'కొట్టద్దురా' అన్నా అంతే నమ్మా వాడు పరిగెత్తి పోయి మేడమీద గదిలో దూరి తలుపులు బిగించు-కున్నాడు ఎంత పిలిచినా రావడం లేదు ఏం చెయ్య-మంటావమ్మా? నేను వాణ్ణసలేం అనలేదు మరి "

భువనేశ్వరికి ఏం చేయాలో తోచలేదు చేతులు వణుకుతున్నాయి ఎదురుగా కదలకుండా నిలుచుని చూస్తున్న రాజుకు విషయం చెప్పి, ఏం చేసేది రాజా? అనడిగింది

గదిలో దూరి తలుపేసుకుంది చిన్న బాబా మేడమ్?

కాదయ్యా పెద్దవాడు

ఇంక దిగులెందుకు? పెద్ద బాబయితే లోపల బోర్ కొట్టినప్పుడు బోల్ట్ తీసుకుని రాగలడు కదా?

అంతే నంటావా?

మీరూరికే హైరాన పడకండి మేడమ్ ఒకరు లోపలుంటే, బయటున్న మిగతా ఇద్దరూ అయినా మరో గొడవ లేకుండా ఉంటారు కదా?"

'నిజమేకదూ? అనుకుని, ఇదిగో రమా నువేం వర్రీ అవకు నువ్వు, తమ్ముడూ ఆడుకోండి వాడికి తొందరగా అన్నం పెట్టెయ్యి ఏం? ఇదిగో ఆ వెధవ తలుపు తీసుకుని వచ్చాక నాకు ఫోన్ చెయ్యమని చెప్పు వాణ్ణి బ్లాస్ట్ చేస్తాను వాడికిపూట అన్నం పెట్టకు . అని చెప్పి ఫోన్ పెట్టెయ్యబోతూ, మళ్ళి రెండో ఆలోచనతో పోని అన్నం పెట్టులే ఆకలేసి ఇంకేం గొడవ చేస్తాడో మళ్ళి నాకు ఫోన్ చేసి డిస్టర్బ్ చేయకు ఇంటి కొచ్చిన తర్వాత చూస్తాలే ఆ హరిగాడి పని అని ఫోన్ పెట్టేసింది భువనేశ్వరి


మళ్ళీ కడుపులో నొప్పి మొదలయింది ఈసారి కాస్త ఎక్కువగానే ఉంది చేస్తున్న పని ఆపి ఊరికే కూర్చుంది తనకు కడుపులో నొప్పి రావటం ఎప్పటి-నుంచీ అని ఆలోచిస్తోంది ఇరవయి రోజుల క్రితం ఒక రోజు ఒకసారి, తర్వాతొక రాత్రి నిద్రలో వచ్చింది గుర్తొచ్చింది ఇంకా బాగా గుర్తు చేసుకుంటే రోజులో ఎప్పుడో ఒకప్పుడు, ఒక అర గంటసేపయినా ఈ నొప్పి, మంట రావటం తెలిసింది అజీర్తి రోగం లాంటివి భువనేశ్వరి చిన్నప్పటినుంచి ఎరుగదు అసలు కడుపు నొప్పి రావటమే కొత్తగా ఉంది మొదట్లో పట్టించుకోవలసినంతగా మంట ఉండేది కాదు కానీ, ఈ రోజెందుకో ఎక్కువగా ఉంది అనుకుంది ఆమె కొంపదీసి తన కడుపు లోపల కొత్తగా పుళ్ళు అంటే అల్సర్స్ ఏవీ అభివృద్ధి చెందటం లేదు కదా? ఏమో! తనకేం తెలుసు చిన్నగా అల్సర్‌గా వచ్చిందే, నిదానంగా కాన్సర్‌గా మారుతుందట కొంత మందిలో!

అమ్మో! తనకే గనుక కాన్సర్ వస్తే! వద్దు వద్దు తను హఠాత్తుగా చచ్చిపోతే, తన భర్తా, పిల్లలు అన్యాయం అయిపోరు? తన భర్త అయితే అమాయకుడు, పిల్లలేమో తల తిక్క వాళ్ళూను తను లేకుండా వాళ్ళు ఎట్లా బ్రతుకుతారు?

మనసుకు కళ్ళెం వేయకుండా వదిలేస్తే ఆలో-చనలు ఎంత దూరం అయినా వెళ్ళిపోతాయి

'చీ! ఏమిటిట్లా ఆలోచిస్తున్నాను? నాకే మయిందీ రోజు? కడుపునొప్పి, మంట రోజు రోజుకు ఎక్కువ అవుతోంది, ఎక్కువసార్లు వస్తోంది నిజమే! అదీ పని ఎక్కువగా ఉన్న బిజ టయింలో, అర్ధరాత్రి మంచి నిద్ర మధ్యలో రావటంవల్ల చాలా కష్టంగా ఉంది దాన్నలాగే నిర్లక్ష్యం చేసే బదులు డాక్టరుకు చూపించుకోవచ్చు గదా? దానికేం డాక్టరు విమల తన స్నేహితురాలే! ఆమె దగ్గరికి వెళితే సరి బాగు చేస్తుంది' అని తన్ను తాను సమాధాన పర్చుకుంది

కొంత సేపటికి నొప్పి తగ్గిన తర్వాత పని ప్రారం-భించింది కానీ ఆ రోజంతా, తనకు అల్సర్ ఉందేమోనన్న అనుమానం, ఆమె మనసును తినేస్తోనే ఉంది అనుకున్న పని ఏదయినా వీలయి-నంత త్వరలో చేసేయాలి అది ఆమె అలవాటు



అందుకని ఆ సాయంత్రమే డాక్టరు విమల దగ్గరి కెళ్ళాలని నిర్ణయించుకుంది

★ ★ ★ ★

సాయంత్రం ఆరు గంటలయుంటుంది 'శ్రీ వెంకట రమణా నర్సింగ్ హోమ్'లో తన గదిలో, పేషంట్లతో బిజీగా ఉంది డాక్టర్ విమల ఆమెదీ, భవనేశ్వరిదీ ఒకే వయసు ఇద్దరూ కాలేజీలో కలిసి పి యు సి చదువుకున్నారు తర్వాత ఇద్దరి దార్లు వేరయినా, వారి 'స్నేహం' అనే మొక్కకు శ్రద్ధగా ఇద్దరూ నీళ్ళు పోసి, పోషణ చేస్తుండటాన, ఇప్పటికీ, చిన్నప్పటి-లాగే మాట్లాడుకోగలరు

భవనేశ్వరి దూకుడుగా గది తలుపు దగ్గరగా వేసున్నది తోసుకుని లోపలికి వచ్చేసరికి, డాక్టర్ విమల ఒక మధ్య వయస్కురాలయిన గర్భిణీ స్త్రీని పరీక్షించి స్క్రీన్ దాటి ఇవతలికొచ్చింది

"కూర్చో భువనా' అని స్నేహితురాలికి చెప్పి, పేషంటును వచ్చి ఇంకో కుర్చీలో కూచో మన్నది "ఏవమ్మా ఈసారయినా ఆపరేషన్ చేయించుకోకపోతే లాభం లేదు మీ ఆయన్ని రమ్మను నేను మాట్లాడు-తాను", అని చెప్తూ చీటీ రాసి చేతికిచ్చి పంపేసింది

"పిల్లలెంత మంది ఆమెకు?" అడిగింది భవనేశ్వరి

అబ్బో ఎందరోనా? అయిదుగురూ అంతే! మరొక్క నెల రోజులకి ఆరుగురవుతారు,' సిరియస్‌గా చెప్పింది డాక్టరు

## అసలు మందు

"బాబోయ్' నేను ముగ్గురికే చచ్చిపోతున్నానే వేగలేక వీళ్ళు ఇంతింత మందిని ఎట్లా సాకుతారో అర్థం కాదు "

ఏమిటీ ఈ రోజు అపురూపంగా ఆస్పత్రికొచ్చావే! ఎపుడూ ఇంటికే వస్తావు కదా? పిల్లలేరీ? ఒక్క-దానివే వచ్చావా?

వాళ్ళకేం రోగం నాతో రావటానికి తనలో తను అనుకుంటున్నట్లుగా పైకే అనేసింది

అయితే నీకేనన్నమాట రోగం వచ్చింది కొత్తగా ఉందే! రోగాలకూ నీకూ చాలా దూరం కదా?

అది సరే గానీ, నేనొకటడుగుతా చెప్పనా విమలా? అల్సర్స్ అని వస్తాయికదా? వాటిని నిర్లక్ష్యం చేస్తే, కాన్సర్‌గా మారే ప్రమాదం ఉంది కదూ?'

ఎమిటీ ప్రశ్న? రేడియోలో ఇంటర్వ్యూ లాగా ఉందే' అసలిప్పుడు అల్సర్ ఎవరి కొచ్చింది? అది ఏ రకం అల్సర్ అని డాక్టర్ చెప్పారు?

నాకేనే అల్సరు ఏ రకమో ఇడుగో వచ్చాను కదా, మరి నువే చెప్పాలి

నీ మొఖం నాకు తెలకుండా నీకు అల్సర్ ఎలా వచ్చింది? ఎచ్చి మాటలు వదిలేసి, అసలు నీ బాదేమిటో నాకు చెప్పు అడుగో అలా కోపంగా చూతకు కొన్నేపు న స్నేహితురాలినని మరిచి పోయి వివరాలు చెప్పమ్మా ఆ రోజు భువనేశ్వరి చెప్పిన-దంతా జాగ్రత్తగా విన్నది డాక్టరు విమల మరు రోజుదయం రమ్మని, ఇ స జి , ఎక్స్‌రే తీయించి, రక్త పరీక్ష వగయిరాలన్నీ చేయించింది రెండు రోజుల తర్వాత వస్తే రోగ నిర్ధారణ అయివుంటుం-దని స్నేహితురాలికి చెప్పి పంపింది

★ ★ ★ ★

భువనేశ్వరి ఆత్రుత ఆపుకోలేక రేండో రోజు మధ్యాహ్నం స్నేహితురాలికి ఫోన్‌చేసి అడిగింది, తన జబ్బేమిటని నీకు రేపటిదాకా టయిం పెట్టాను కదా?రేపొద్దున్నేరా నా దగ్గరికి అప్పుడు చెప్తాను కాస్త టయిం ఉంచుకుని రా గబగబా వెళ్లాలంటె కుదరక పోవచ్చు, అని చెప్పి, సస్పెన్స్‌ను మరింత పెంచేసింది డాక్టర్ విమల

ఆ రోజు ఉదయం సరిగ్గా 9 గంటలకు శ్రీ వెంకటేశ్వరా నర్సింగ్ హోమ్ ముందర భువనేశ్వరి మోపెడ్‌మీద వచ్చి చేరుకుంది గబగబా లోపలి కెళ్ళింది పేషంట్లు రాకకు ఇంకా టయిం ఉండటం-వల్ల డా విమల తాపీగా కూర్చుని పేపరు చూసు-కుంటోంది

ఈ రాస్కెల్స్‌కి స్కూలు సెలవులు ఎందుకొస్తా-యో తెలీదు విమలా! నువ్ త్వరగా ఛమ్మన్నావా? ఇంట్లోంచి వేగం బయట పడదామంటె, కాలికి చేతికి అడ్డం వస్తూనే వుంటారు ఒకొక్కసారి వాళ్ళందర్ని దరసగా తుపాకితో కాల్చేసి, నేనూ కాల్చుకుందామా


ఒక అపూర్వ సదుపాయాన్ని తక్షణం
ఉపయోగించుకోండి
అడ్వాన్సు పంపవలసిన
అవసరం లేదు.




"ఫ్యూజి" జపాన్ మోడల్ "టు-ఇన్-వన్"ని
మీరు పొందవచ్చును.
(ట్రాన్సిస్టర్‌తో బాటు టేప్ రికార్డర్)
కేవలం రు.175/-కే స్టాకులు ఉన్నంత వరకు
మొదటగా అందిన 50 ఆర్డర్‌లకు ఉచితంగా
-గోగి మిక్సర్-కమ్-గ్రైండర్లు యివ్వబడును
మీకు ఒకటి సమకూర్చుకోడానికి ఇంగ్లీషులో మీ అడ్రసు
యిస్తూ ఈ క్రింది చిరునామాకు వ్రాయండి

**LUCKY SALES (W1)**
**C-57-IV LAJPAT NAGAR N. D-110024.**



వైద్యంనుండి చక్కటి ఫలితాన్ని పొందండి

# తెల్లమచ్చలకు చికిత్స



తెల్లమచ్చలు నయంకాని వేమీ కాదు. సకాలంలో సరైన చికిత్స చేస్తే మిగిలిన జబ్బులలాగే ఇది కూడ నయంచేయొచ్చు. మా నిరంతర పరిశోధనల ఫలితంగా తెల్లమచ్చ (బొల్లి)ను నయం చేయటంలో మేము



విజయం సాధించాం. ఈ మందు ఎంత శక్తివంతమైందంటే ఎంత వేగంగా తగ్గిస్తుందంటే—ఉపయోగించిన వెంటనే చర్మం రంగు మారటం ప్రారంభిస్తుంది, కుదుళ్ళను నాశనం చేస్తుంది. మరియు చర్మం యొక్క సహజరంగును త్వరగా పునరుద్ధరిస్తుంది. ఇతర వైద్యులతో మీరు విసిగిపోయి వుంటే మా మందును ఒక్కసారి వాడినంతనే మీకు తృప్తి కలుగుతుంది. మీ జబ్బును గురించిన పూర్తి వివరాలు వ్రాసి మా ఉచిత సలహాను అడగండి.

ఈ వైద్యం కోసం మందుసు ఎవరైనా చేయవచ్చును.
విశ్వసనీయమైన ఫలితాన్ని చూచి మొదలెట్టండి.

***SRI AYURVEDIC PHARMACY*** (ASP .)
**P.O. KATRI SARAI (GAYA)**

అన్నంత కోపం వచ్చేసింది

లోకంలో పిల్లలున్న వాళ్ళు చాలా మందున్నారు భువనా నువొక్క దానివేకాదు పిల్లలున్న తర్వాత, వాళ్ళ స్కూళ్ళకు సెలవులు రావటం, సెలవుల్లో వాళ్ళు సరదాగా అల్లరి చేయటం మామూలు విషయాలే వినీ ఇంతగా బెదిరి పోవటం ఎందుకూ?

కుర్చీలో కూర్చుంటూ సరేలే అసలు సంగతి చెప్పు నన్నెందుకిలా సస్పెన్స్‌లో పెట్టి చంపుతున్నావు? నాకొచ్చిన రోగం ఏమిటి? అల్సరేనా?

కాదు

భువనేశ్వరి ఊహించని జవాబు మరి

నీకు అల్సర్ లేదని నువ్వు మొన్న సాయంత్రం మొదట వచ్చినప్పుడు నిన్ను పరీక్షించి నీ జబ్బు లక్షణాలు విన్నప్పుడే నాకు తెలిసిపోయింది

మరయితే ఈ పరీక్షలు అవీ

**"ఇవన్నీ నీ సంతృప్తి కోసం, నీకు అల్సర్, క్యాన్సర్ లాంటి దేమీ రాలేదని నమ్మకంగా తెలియాలనీ, చేయించాను "**

**"ఉద్ధరించావు గానీ, నువు చెప్తున్నది నిజమేనా? బ్లఫ్ చేస్తున్నావా?"**

**"అదుగో చూడు మళ్ళీ అపనమ్మకం నేన్నీ కళ్ళకి అసలు డాక్టరులాగా కనిపిస్తున్నానా?"** కోపంగా లేచి నిలుచుంది. డాక్టరు

"సారీ విమలా!" అని తల వంచుకుంది

"నీ కడుపులో నొప్పికి మందు తెలుసా?"

"అది నీ దగ్గరే ఉంది భువనా! అసలు నీకు ఈ నొప్పి, మంట ఎందుకు వస్తున్నాయో తెలుసా? టెన్షన్, భయం, వర్రీ, దిగులు – ఇలాంటివన్నీ ఎక్కువయి, నీ శరీరం తట్టుకో లేకుండా ఉంది భువనేశ్వరి అన్న పేరు నీ కెందుకు పెట్టారో గానీ, భవనం మొత్తాన్ని నువే మోస్తున్నదానిలా ప్రవర్తిస్తుంటావు "

హఠాత్తుగా నీకేమయింది? నీకు కొత్తగా వచ్చిన సమస్య ఏమిటి నాకు చెప్పు ఎందుకిట్లా అయింది?

వద్దు వద్దన్నా, ప్రమోషన్ ఇచ్చి, ఆ న్యూస్ ఎడిటర్ కుర్చీ ఎక్కించారు అప్పటినుంచే మొదలయింది కడుపు నొప్పి

ఏం? ఆ పని నువ్వీ రోజు కొత్తగా చేస్తున్నది కాదే మునుపటి న్యూస్ ఎడిటర్‌కి, అనారోగ్య దశలో అసిస్టెంటుగా చాలాసార్లు చేశావు కదా?"

"అలా చేయటం ఇదీ ఒకటిలా అవుతుంది అసలీ పోస్ట్ మా 'చీఫ్ సబ్' రాఘవకు వస్తుందనుకున్నారు అందరూ అనుకోకుండా నాకు వచ్చింది నామీద ఆయనకు కోపం, కసి ఉండవూ? దాంతో నే చేసిన పనిలో ఏం లోపాలు దొర్లుతాయో, అందుకు ఏం విమర్శలు వినాల్సొస్తుందో అని నా జాగ్రత్తలో నేనుంటాను

అయినా ఆయనా, నువ్వు ఒకేసారే చేరారు కదా? ఆయన నీకన్నా ముందు చీఫ్ సబ్ అవలేదా? నువ్వు కసి పెట్టుకున్నావా? అవతలి వ్యక్తి అంతే అని ఎందుకనుకోవు?

భువనేశ్వరి దగ్గర జవాబు లేదు

సారీ భువనా? నిన్ను బాధిస్తుంటే నన్ను క్షమించు డాక్టర్‌గా అయినా స్నేహితురాలిగా అయినా నీకు సహాయం చేయాలనే నా ప్రయత్నం అంతా

**"నాకు తెలుసు విమలా" కళ్ళు నీటితో నిండుతుండగా, స్నేహితురాలి చేతిని తన చేతుల్లోకి తీసుకుంది భువనేశ్వరి**

**"చూడు భువనా! నీ ఆరోగ్యం ముందర. ఉద్యోగం, అక్కడి బాధ్యతలు, సంసారం, భర్త, పిల్లలు ఏవీ ముఖ్యం కావు మొదట ఆరోగ్యం చక్కదిద్దుకుంటే, తర్వాత ఎన్ని బాధ్యతలు అయినా భుజానేసుకోవచ్చును టెన్షన్ తగ్గించుకుని, రిలాక్స్ అయిపో నీ కడుపు నొప్పి దానంతట అదే బాగవుతుంది**

**పూర్తిగా ఏ మందూ ఇవ్వకుండా నీకు నువే బాగుచేసుకోమ్మనటం న్యాయం కాదు అందుకని ఇదుకో ఈ సీసా తీసుకో ఇందులో ఇరవయి మాత్రలున్నాయి అయిపోయినప్పుడు నా దగ్గరికి రా ఇంకొకటిస్తాను అయితే ఇవి నొప్పి పోగొట్టే మాత్రలు కావు సుమా! నీకు టెన్షన్, శ్రమ, దిగులు ఎక్కువయినప్పుడు, ఈ మాత్ర వేసుకుంటే, నీ శరీరం పూర్తిగా రిలాక్స్ అయిపోతుంది అదే నొప్పిని పోగొడుతుంది '**

భువనేశ్వరి సీసా తీసుకుని ఆఫీసుకు బయలుదేరింది

దారి వెంట స్నేహితురాలి మాటల్నే మననం చేసుకుంది ఒక గంటసేపు పని చేసింది కడుపులో కొద్దిగా పట్టినట్లు అనిపిస్తే, ఒక మాత్ర వేసుకుని కాస్సేపు ఊరికే కూర్చుంది మళ్ళీ ఆలోచించింది టేబిల్ మీదున్న మాత్రల సీసా, తన పట్టుదలనూ, మనో నిబ్బరాన్నీ, చాలెంజ్ చేస్తున్నట్లు అనిపించింది తలుపు అవతలున్న రాజును పిలిచి, ఈ సీసా కిటికీ లోంచి బయట పారెయి అని చెప్పి ఇచ్చేసింది

ఫోన్ దగ్గరికి లాక్కుని, డాక్టరు విమల నంబరు డయల్ చేసింది

హలో డాక్టరు విమలేనా నేను విమలా భువనేశ్వరిని సారీ! నువిచ్చిన మాత్రల సీసా ఇప్పుడే కిటికీలోంచి బయట పారేయించాను

నాకు తెలుసు నీకు వాటి అవసరం లేదని అసలు మందు నీ దగ్గరే ఉందని చెప్పలేదూ? సరేగానీ ఈ పని ఇంత ఆలస్యంగా చేశావేం? నేను ఎప్పటినుంచి నీ ఫోన్ కోసం చూస్తున్నా విష్ యూ బెస్ట్ ఆఫ్ లక్ ప్రమోషన్ వచ్చినందుకు నాకొక పార్టీ ఇచ్చేయి నీ కడుపు నొప్పి పూర్తిగా నయం అయిపోతుంది గలగల నవ్వుతూ ఫోన్ పెట్టేసింది డాక్టరు విమల □

## భూస్వామి

పగలు రాత్రి
ఎండా వానని లేక
చేతులు –
పడిన కష్టమంతా
సంపాదించినదంతా
జానెడు కడుపు
మొక్కును
తీర్చను సరిపోతుంది

—ఈతకోట సుబ్బారావు

